కుమారుడు పట్టించుకోవడం లేదని ఆర్డీఓకు ఫిర్యాదు

ఆర్డీఓకు ఫిర్యాదు చేస్తున్న నర్సయ్య దంపతులు

సూర్యాపేటటౌన్, అక్టోబర్ 23 : కుమారుడు పట్టించుకోవడం లేదని బుధవారం ఆర్డీఓ వేణు మాధవరావుకు వృద్ధ దంపతులు ఫిర్యాదు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. ఆత్మకూర్.ఎస్ మండలం కందగట్ల గ్రామానికి చెందిన అర్రూరు నర్సయ్య, అన సూర్యకు వెంకన్న ఒక్కడే కుమారుడు. గత 20 ఏండ్లగా వేరు కాపురం పెట్టాడు. నర్సయ్యకు చెందిన ఐదెకరాల భూమిని మూడేళ్లుగా సాగు చేసుకుంటున్నాడు. తల్లిదండ్రులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వక పోగా.. తినేందుకు ధాన్యం కూడా ఇవ్వడం ఇదు. ఇదేమని అడిగితే వారిపై చేతబడి నెపం మోపి ఇంటి నుంచి గెంటివేశాడు. ఇదే విషయమై పెద్దమనుషుల సమక్షంలో పంచాయితీ పెడితే సీజన్‌కు రూ.5వేలు, పుట్టెడు వడ్లు ఇస్తానని ఒప్పుకొని ఇప్పుడు మొఖం చాటేశాడు. ఉన్న భూమినంతా తన పేరు మీద రాయాలని ఇబ్బందులకు గురి చేస్తున్న వెంకన్న ఆగడాలకు తాళలేక తమకు న్యాయం చేయాలని ఆర్డీఓను వేడుకున్నట్లు నర్సయ్య దంపతులు తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే మందుల సామేల్

నూతనకల్ : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

నూతనకల్, అక్టోబర్ 23 : ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. అనంతరం పశువుల కోల్పోయిన ఆరుగురు రైతులకు నష్ట పరిహారం చెక్కులు అందించారు. కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంపీడీఓ సునీత, పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్‌రెడ్డి నాయకులున్నారు.

కోదాడ రూరల్ : పట్టణ పరిధిలోని కొమరబండలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్‌రెడ్డి, నాని, ఏఓ రజని, రామారావు, భద్రిగౌడ్ పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండలంలోని సింగారెడ్డిపాలెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తాసీల్దార్ లాలూనాయక్ ప్రారంభించారు. ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఏపీఎం అజయ్‌నాయక్, ఏఓ అనిల్‌నాయక్, శైలజ రాయి, చంద్రకళ, లలితమ్మ, గీతరాణి పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌పై కేసు నమోదు చేయాలి : బీఆర్ఎస్

పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గరిడేపల్లి, అక్టోబర్ 23 : మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులపై బుల్డోజర్లు ఎక్కిస్తామని అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్‌పై కేసు నమోదు చేయాలని హుజూర్‌నగర్ బీఆర్ఎస్ నాయకులు రాపోలు నవీన్‌కుమార్ బుధవారం పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ చలికంటి నరేశ్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిలా కాకుండా ముఠా నాయకుడిగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్ భాష శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఉందని విమర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పల్లెపంగ నాగరాజు, రాం సైదులు, మధు, నందిపాటి నరహరి, బుడిగ సతీశ్‌గౌడ్ తదితరులున్నారు.

సైన్స్ సంబురాలను విజయవంతం చేయాలి : ఎంఈఓ

హుజూర్‌నగర్ : చెకుముకి టెస్ట్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

మేళ్లచెర్వు, అక్టోబర్ 23 : జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న సైన్స్ సంబురాలను విజయవంతం చేయాలని ఎంఈఓ వెంకట్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కందిబండ ఉన్నత పాఠశాలలో జేవీవీ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన చెకుముఖి టాలెంట్ టెస్ట్ పోస్టర్ల ఆవిష్కరణలో ఆయన హాజరయ్యారు. నవంబర్ 7న పాఠశాల స్థాయిలో, 21న మండల స్థాయిలో, 28న జిల్లా స్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో జెవీవీ రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్. జాఫర్, హెచ్ఎం అనీల్‌కుమార్, నారపరెడ్డి, రోషిరెడ్డి, ఉపేంద్రయ్య, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : చెకుముకి టాలెంట్ టెస్ట్ గోడ పత్రికను ఆర్డీఓ శ్రీనివాసులు, ఎంఈఓ సైదానాయక్ బుధవారం పట్టణంలోని జడ్పీఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి, జయవాణి పాల్గొన్నారు.

బూరుగడ్డలో పారిశుధ్యం పడకేసింది : బీఆర్ఎస్

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు పరశురాం

హుజూర్‌నగర్ రూరల్ , అక్టోబర్ 23 : మండలంలోని బూరుగడ్డ గ్రామపంచాయతీలో పారిశుధ్యం పడకేసిందని బీఆర్ఎస్ నాయకుడు మాడుగుల పరశురాం అన్నారు. బుధవారం ఆయన విలేరులతో మాట్లాడుతూ ప్రత్యేకాధికారుల పాలనలో వీధుల్లో చెత్త పేరుకొని వ్యాధులు వ్యాపిస్తున్నాయని ఆరోపించారు. అధికారులు స్పందించి పారిశుధ్య చర్యలు చేపట్టాలని కోరారు. ఆయన వెంట నాయకులు వీరయ్య, గురుస్వామి, వెంకన్న ఉన్నారు.

బహుజన నాయకులను కాంగ్రెస్ ఎదగనివ్వదు : మహేశ్‌యాదవ్

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు పరశురాం

మద్దిరాల, అక్టోబర్ 23 : బహుజన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులను రాజకీయంగా ఎదుగనీయకుండా చేయడమే కాంగ్రెస్ పార్టీ పనిగా పెట్టుకుందని భారత యాదవ సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిటి మహేశ్ యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన మాట్లాడారు. సమావేశంలో స్వామి, భరత్, రాము, ఎల్లేశ్, నరేశ్ తదితరులున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 6304222202.
NT-338782

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హుజూర్‌నగర్ : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638

నియామకానికి బ్రేక్

పూర్తికాని స్పెషల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయుల జాయినింగ్

- అసంపూర్తిగా స్కూల్ అసిస్టెంట్ పోస్టులు
- జిల్లాలో 11 మంది అభ్యర్థుల ఎదురుచూపు
- న్యాయం చేయాలని వేడుకోలు.. పట్టించుకోని ప్రభుత్వం



సూర్యాపేట అర్బన్, అక్టోబర్ 23 : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ -2024లో స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ల నియామకాలకు బ్రేక్ పడింది. జిల్లా వ్యాప్తంగా స్పెషల్ ఎడ్యుకేషన్ కేటగిరీలో ఎంపికైన 11 మంది స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుల సర్టిఫికెట్ పరిశీలన పూర్తి కాక, నియామక పత్రాలు అందక ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారు. వారితో పాటు డీఎస్సీలో ఇతర విభాగాల్లో ఎంపికైన అభ్యర్థులు విధుల్లో చేరగా.. స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లకు నేటికీ నియామక పత్రాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదే విషయమై పలుమార్లు మంత్రులు, ప్రజాప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులను కలిసి వినతి పత్రాలు అందించినా.. లాభం లేకుండా పోయిందని, ప్రభుత్వంలో చలనం లేదని అభ్యర్థులు మానసిక వేదన పడుతున్నారు.

కారణమేంటి?

స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ అంటే (బుద్ధి మాంద్యం, చెవిటి, మూగ, అంధత్వం, ఆటిజం, అభ్యసన వైకల్యం)కలిగిన పిల్లలకు బోధించే వారు. ఆ ఉపాధ్యాయులకు స్పెషల్ టెట్ నిర్వహించి నియామకాలు ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో వారు కోర్టుకు వెళ్లారు. అదే సాకుగా చూపుతూ నియామకాలను నిలిపి వేశారు. దీంతో జిల్లాలో అత్యుత్తమ ర్యాంకులు పొంది ఎంపికైన 11 మంది అభ్యర్థులు ఇప్పటి వరకు ఉద్యోగాల్లో జాయిన్ కాలేదు.

ఎస్జీటీ నియామకాలు పూర్తి.. ఎస్ఏ పోస్టుల నిలిపివేత

డీఎస్సీ నియామకాల్లో జిల్లా వ్యాప్తంగా స్పెషల్ ఎడ్యుకేషన్‌లో 30 మంది ఎస్జీటీ, 11 మంది స్కూల్ అసిస్టెంట్‌లు ఎంపికయ్యారు. ఇందులో 30 మంది ఎస్జీటీలకు నియామక పత్రాలు అందించారు. మిగిలిన 11 మంది స్కూల్ అసిస్టెంట్ల నియామకాలను కోర్టు పేరుతో నిలిపివేశారు. అయితే కోర్టు ఈ విషయమై ఎలాంటి స్టే ఇవ్వలేదని, ప్రభుత్వం, అధికారుల అలసత్వం వల్లే నియామకాలు నిలిచిపోయాయని అభ్యర్థులు వాపోతున్నారు.

ప్రభుత్వం స్పందించాలి

స్పెషల్ ఎడ్యుకేషన్ స్కూల్ అసిస్టెంట్ విభాగంలో నేను జిల్లా స్థాయి ఫస్ట్ ర్యాంకు సాధించాను. కానీ ప్రభుత్వం మా నియామకంపై ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కోర్టు పేరు చెప్పి ఎంపికైన అభ్యర్థులకు పోస్టులు ఇవ్వకుండా ఆలస్యం చేస్తుండడంతో మధ్య తరగతికి చెందిన మా కుటుంబాలు తీవ్ర ఆవేదన చెందుతున్నాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి మా నియామకాలు చేపట్టాలి. ఇప్పటికే మంత్రులు, అధికారులను కలిసి మా బాధను వివరించాం. ఏ ఒక్కరూ కూడా పట్టించుకోవడం లేదు.

- షేక్ నీలోఫర్, సూర్యాపేట

కోర్టు కేసుతోనే ఆలస్యం

స్పెషల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయుల నియామకాలకు సంబంధించి కోర్టులో కేసుతోనే ఆలస్యం అవుతుంది. అభ్యర్థులు స్పెషల్ టెట్ పేరుతో కోర్టుకు వెళ్లడంతో కొన్ని జిల్లాల్లోని స్కూల్ అసిస్టెంట్, ఎస్జీటీ నియామకాలు నిలిచిపోయాయి. ప్రభుత్వం, కోర్టు నుంచి ఆదేశాలు రాగానే నియామకాలు పూర్తి చేస్తాం

- అశోక్ కుమార్, డీఈఓ, సూర్యాపేట

డీఎంఎల్టీ, డీఓఏ కోర్సులకు దరఖాస్తులు

సూర్యాపేటటౌన్, అక్టోబర్ 23 : 2024-25 విద్యా సంవత్సరానికి డీఎంఎల్టీ, డీఓఏ రెండేండ్ల పారామెడికల్ కోర్సులకు బైపీసీ విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ జయలత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ, ఇతర కోర్సుల దరఖాస్తులు కూడా పరిశీలించనున్నట్లు పేర్కొన్నారు. రూ.100 చెల్లించి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో దరఖాస్తు ఫారం పొందాలని సూచించారు. ఈనెల 30వ తేదీ వరకు దరఖాస్తులు సమర్పించాలని, వివరాలకు 97015 44047 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

లైంగికదాడికి యత్నం.. కేసు నమోదు

సూర్యాపేట, అక్టోబర్ 23(ఆత్మకూర్.ఎస్) : ఆత్మకూర్.ఎస్ మండల పరిధిలోని ఇస్తాలపురం గ్రామంలో మహిళపై లైంగికదాడికి యత్నించిన వ్యక్తిపై బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. వివరాలు.. గ్రామానికి చెందిన మహిళ భర్త లారీ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈనెల 21న అతను డ్యూటీకి వెళ్లడంతో ఇద్దరు పిల్లలతో కలిసి మహిళ ఇంట్లో నిద్రిస్తున్నది. అదే రోజు అర్ధరాత్రి ఇస్తాలపురం గ్రామానికి చెందిన ఇరుగు హరీశ్ అనే వ్యక్తి తలుపు తట్టి ఇంట్లోకి చొరబడి లైంగిక దాడికి యత్నించాడు. మహిళ కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చేసరికి హరీశ్ పారిపోయాడు. మహిళ ఈ విషయాన్ని భర్తకు చెప్పడంతో ఈ నెల 22న గ్రామంలో పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీ పెట్టారు. ఈ నేపథ్యంలో హరీశ్ సదరు మహిళ భర్తపై దాడి చేశాడు. దీంతో బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో భార్య భర్తలు ఫిర్యాదు చేయగా హరీశ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్ఓ రత్నావత్ శంకర్‌నాయక్ తెలిపారు.

బెల్టుషాపు యజమాని బైండోవర్

సూర్యాపేట, అక్టోబర్ 23 (ఆత్మకూర్.ఎస్) : మండల పరిధిలోని గట్టికల్ గ్రామంలో ఈ నెల 2న గాంధీ జయంతి సందర్భంగా గ్రామంలో సంపూర్ణ మద్యపాన నిషేధం అమలుకు గ్రామస్తులు తీర్మానించారు. ఈ నెల 14వ తేదీ నుంచి దాన్ని అమలు చేస్తుండగా ఈ నెల 21న సోమవారం రాత్రి తన్నీరు యాదగిరి మద్యం విక్రయిస్తుండడాన్ని గ్రామస్తులు గమనించారు. తీర్మానించాక కూడా మద్యం విక్రయిస్తున్న యాదగిరి ఇంటి ఎదుట గ్రామస్తులు ధర్నా చేశారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో రూ.రెండు లక్షల పూచికత్తుతో బైండోవర్ చేసినట్లు ఎస్‌హెచ్ఓ రత్నావత్ శంకర్ నాయక్ తెలిపారు.

జమిలి ఎన్నికలతో ప్రజాస్వామ్యం ఖూనీ : సీపీఎం

నేరేడుచర్ల, అక్టోబర్ 23 : కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చే జమిలి ఎన్నికలతో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుందని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. మండలంలోని ముకుందాపురంలో బుధవారం నిర్వహించిన పార్టీ మండల మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమావేశంలో సీపీఎం నాయకులు పారేపల్లి శేఖర్‌రావు, పాండు, నగేశ్ ఉన్నారు.

గరిడేపల్లి : జమిలి ఎన్నికలు దేశానికే ప్రమాదకరమని సీపీఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్ అన్నారు. మండల కేంద్రంలో 'ఒకే దేశం ఒక ఎన్నిక'ను వ్యతిరేకించే కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. కార్యక్రమంలో అమీన, ప్రమీల, సుజాత, నిమ్మల సైదులు, ఎల్లమ్మ, పెంటమ్మ, రమణ తదితరులున్నారు.

సీపీఎం పట్టణ కార్యదర్శిగా నగేశ్

నేరేడుచర్ల, అక్టోబర్ 23 : సీపీఎం పట్టణ కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన కొదమగుండ్ల నగేశ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నెల 22న దిర్శించర్లలో జరిగిన పార్టీ పట్టణ మహాసభలో నాయకులు ఎన్నిక చేసినట్లు బుధవారం నగేశ్ తెలిపారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు

పెండింగ్ డీఏ చెల్లించాలని నిరసన

అర్వపల్లి, అక్టోబర్ 23 : పెండింగ్‌లో ఉన్న 5 డీఏలను చెల్లించాలని టీపీయూఎస్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మండలంలోని కొమ్మాల జడ్పీహెచ్ఎస్‌లో ఉపాధ్యాయులు బుధవారం నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంధ్యారాణి, శేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

తాసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న సీపీఎం నాయకులు

కలెక్టరేట్ ఎదుట ధర్నాను విజయవంతం చేయాలి : సీపీఎం

హుజూర్‌నగర్, అక్టోబర్ 23 : దేశవ్యాప్తంగా రోజు రోజుకూ పెరుగుతున్న నిత్యావసర ధరలకు వ్యతిరేకంగా అక్టోబర్ 28న సూర్యాపేట కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నాగారపు పాండు పిలుపు నిచ్చారు. ఈ మేరకు బుధవారం తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తాసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో నాయకులు దుగ్గి బ్రహ్మం, పల్లె వెంకట్‌రెడ్డి, భిక్షం, వెంకటి, గోవింద్, వెంకటేశ్, వీరయ్య, కృష్ణ, లాలయ్య పాల్గొన్నారు.

తాత్కాలిక దవాఖానను పరిశీలిస్తున్న ఎంపీడీఓ భూపాల్‌రెడ్డి

వ్యక్తిగత శుభ్రత ప్రాముఖ్యం : ఎంపీడీఓ

చింతలపాలెం, అక్టోబర్ 23 : అతిసార వ్యాధి నియంత్రణకు వ్యక్తిగత శుభ్రత ప్రాముఖ్యమని ఎంపీడీఓ భూపాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక దవాఖానను బుధవారం ఆయన సందర్శించారు.

మైనర్‌పై అసభ్యకర ప్రవర్తన

- ముగ్గురు అరెస్ట్.. పరారీలో మరో ముగ్గురు

కోదాడ రూరల్, అక్టోబర్ 23 : మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన మైనర్ బాలిక పట్ల ఆరుగురు వ్యక్తులు అసభ్యకరంగా ప్రవర్తించినట్లు తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు రూరల్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం కేసు నమోదైంది. ఈ కేసులో ముగ్గుర్ని అదుపులోకి తీసుకోగా.. మరో ముగ్గురు పరారీలో రూరల్ పోలీసులు పేర్కొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

చింతలపాలెం, అక్టోబర్ 81 : మండల పరిధిలోని శోభనాద్రిగూడెం గ్రామంలో రేషన్ బియ్యాన్ని అక్రమంగా సేకరిస్తున్నారనే సమాచారం మేరకు బుధవారం పోలీసులు దాడులు జరుపగా ఆ వ్యక్తులు పరారైనట్లు ఎస్ఐ అంతిరెడ్డి తెలిపారు. 3 క్వింటాల రేషన్ బియ్యం, రెండు బైకులు, కాంటా స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. పారిపోయిన వ్యక్తులు వెంకటేశ్వర్లు, పుల్లయ్య, చంద్రం, లక్ష్మణ్, సుధాకర్‌లపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

కోదాడ రూరల్ : మండల పరిధిలోని దొరకుంట సమీపంలో ఎన్‌హెచ్ 65పై సర్వీస్ రోడ్డు సమీపంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు బుధవారం పట్టుకున్నారు. నడిగూడెం మండలం సిరిపురం గ్రామానికి చెందిన జమ్ముల సురేశ్ ఆటోలో 8 బస్తాల రేషన్ బియ్యాన్ని ఆంధ్రాకు తరలిస్తుండగా తనిఖీల్లో భాగంగా పట్టుకున్నట్లు రూరల్ ఎస్ఐ ఎం.అనిల్‌రెడ్డి తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి ఆటోను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత

గరిడేపల్లి, అక్టోబర్ 23 : మండలంలోని వెలిదండ గ్రామానికి చెందిన కొమ్ము వీరబాబు.. తన వన్‌ప్లస్ మొబైల్‌ను నెల రోజుల క్రితం పోగొట్టుకున్నాడు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో సీఐఆర్ పోర్టల్‌లో అప్లోడ్ చేసి ట్రేసింగ్ ద్వారా సెల్‌ఫోన్‌ను దొరకబట్టి బుధవారం ఎస్ఐ నరేశ్ బాధితుడికి అందించారు.

నృసింహుడి కల్యాణం

మఠంపల్లి, అక్టోబర్ 23 : మండల పరిధిలోని మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బుధవారం నృసింహుడికి అర్చకులు స్వాతికల్యాణాన్ని నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ సిరికొండ నవీన్ పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్స్ పంపిణీ

నేరేడుచర్ల, అక్టోబర్ 23 : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఆ కళాశాల సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం ఎంసెట్, నీట్ స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటరమణ, అధ్యాపకులు శ్రీనివాస్, నరసింహారావు, ప్రశాంతి, జానకి రామ్‌రెడ్డి, అంజయ్య, నరసింహాచారి, లక్ష్మయ్య, సునీత ప్రసాద్, గణేశ్ పాల్గొన్నారు.

దర్గారావుకు నివాళి

పాలకవీడు, అక్టోబర్ 23 : మండలంలోని నర్లింగులగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు, రైతు సమన్వయ సమితి జిల్లా కమిటీ సభ్యుడు మలమంటి దర్గారావు చిత్రపటానికి మండలంలోని పలు పార్టీలకు చెందిన నాయకులు బుధవారం నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో డీసీసీబీ జిల్లాకమిటీ సభ్యుడు దొండపాటి అప్పిరెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యర్శి భూక్యా రవి నాయక్, పీఎస్‌సీఎస్ చైర్మన్ యారెడ్ల సత్యనారాయణరెడ్డి నాయకులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శికి నివాళి

గరిడేపల్లి, అక్టోబర్ 23 : పంచాయతీ కార్యదర్శి పెండెం ధనమూర్తి (58) అనారోగ్యంతో గరిడేపల్లిలో మంగళవారం మృతి చెందారు. ఆయనకు మాజీ ఎంపీపీ పైడిమర్రి రంగనాథ్, మాజీ జడ్పీటీసీ పెండెం శ్రీనివాస్‌గౌడ్, త్రిపురం అంజన్‌రెడ్డి, పెండెం ముత్యాలు, రాములయ్య నాయకులు నివాళులర్పించారు.

ఫరీద్‌పాషాకు బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

మద్దిరాల, అక్టోబర్ 23 : మండలంలోని రామచంద్రాపురం బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు షేక్ ఫరిద్ పాషా తల్లి యాఖూబ్‌బీ బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. బీఆర్ఎస్ మండల లాధ్యక్షుడు ఎస్ఏ రజాక్, మాజీ వైస్ ఎంపీపీ బెజ్జెంకి శ్రీరాంరెడ్డి, సర్పంచుల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి బుధవారం ఆమె మృత దేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

రక్తదానం చేయాలి : ఎస్పీ

కోదాడ రూరల్ : విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న సీఐ రాము

సూర్యాపేటటౌన్, అక్టోబర్ 23 : పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా ఈ నెల 25న శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించే రక్తదాన శిబిరంలో యువత, ప్రజలు పాల్గొనాలని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఉదయం 9గంటలకు ఎస్పీ ఇంజినీరింగ్ కళాశాల రోడ్డులోని పోలీస్ కార్యాలయానికి రావాలని కోరారు.

కోదాడ రూరల్ : పట్టణంలోని ఎస్ఆర్ఎం పాఠశాల విద్యార్థులకు స్థానిక పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. సీఐ రాము డయల్ 100, నేరాల నియంత్రణలో సీసీ కెమేరాల పాత్ర, మహిళా రక్షణ చట్టాలు, ఆయుధాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

హుజూర్‌నగర్ : పట్టణ పోలీస్ స్టేషన్‌లో పోలీస్ ఓపెన్ హౌస్ నిర్వహించారు. సీఐ చరమందరాజు, ఎస్ఐ ముత్తయ్య పోలీసుల విధులు, సాంకేతికత సద్వినియోగం, ఆయుధాల ఉపమోగం, కేసుల దర్యాప్తు, కమ్యునికేషన్ వ్యవస్థ, ఫోరెన్సిక్ సైన్స్, రికార్డుల నిర్వహణ, పోలీసుల త్యాగాల గురించి విద్యార్థులకు వివరించారు.

పోలీస్ అమరవీరుల కుటుంబాల సందర్శన

సూర్యాపేట టౌన్ : జిల్లా కేంద్రంలో నివాసముంటున్న పోలీస్ అమరవీరుల కుటుంబాలను సీఐ రాజశేఖర్ సందర్శించి పరామర్శించారు. అమరుడు హెడ్ కానిస్టేబుల్ బడేసాహెబ్, హోంగార్డు మహేశ్వర్ చిత్రపటాలకు నివాళులర్పించారు. వెంకన్న, ఏఎస్ఐ శంకర్ ఉన్నారు.

కోదాడ సబ్ కోర్టు జడ్జిగా సురేశ్

సబ్‌కోర్టు జడ్జి సురేశ్‌ను సన్మానిస్తున్న న్యాయవాదులు

కోదాడటౌన్, అక్టోబర్ 23 : పట్టణ సబ్ కోర్టు జడ్జిగా కె.సురేశ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన సూర్యాపేట కోర్టులో జూనియర్ సివిల్ జడ్జిగా విధులు నిర్వహించి పదోన్నతిపై కోదాడకు వచ్చారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాగతం పలికి సన్మానించారు. కార్యక్రమంలో అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి భవ్య, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ఆర్‌కే మూర్తి, ఉపాధ్యక్షుడు గట్ల నరసింహారావు, సెక్రటరీ చింతకుంట్ల రాంరెడ్డి, పీపీ సిలువేరు వెంకటేశ్వర్లు, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

అధిక సాంద్రత పత్తి సాగుతో మెరుగైన దిగుబడి

- సీఐసీఆర్